జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

శనివారం 11-10-2025





## బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాడాలి

**స్థానిక ఎన్నికల్లో లబ్ది కోసమే రిజర్వేషన్ల డ్రామా**

**మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ అసలు నైజం**

**మాజీ ఎమ్మెల్యే కోరుకంటి**

గోదావరిఖని , అక్టోబర్ 10(ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాటం చేయాలని బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సవాల్ విసిరారు.శు క్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశం ఆయన మాట్లాడారు. రిజర్వేషన్లపై అవగాహన రాహిత్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. అధికారం కోసం బీసీ వాదాన్ని ఎత్తుకున్న హస్తం పార్టీ ఇపుడు నమ్మించి మోసం చేసిందన్నారు.బీసీ రిజర్వేషన్లపై 22 నెలలుగా కాలయాపన చేసిందని,6 గ్యారంటీల తరహాలోనే 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లోనూలబ్ధిపొందాలనిచేసినకుట్రలుపటాపం చలయ్యాయన్నారు.

మిగతా 9లో...






# పార్కుల నిర్వహణ గాలికి

**- మూన్నాళ్ల ముచ్చటగా సుందరీకరణ పనులు - మూలనపడుతున్న క్రీడా పరికరాలు...**

**- అలనా...పాలన లేక ఆదరణ కరువు - ఐదేళ్లు తిరగకుండానే కళతప్పుతున్న ఉద్యానవనాలు**

**కరీంనగర్, అక్టోబరు 10:** నగరపాలక సంస్థ పరిధిలోని పలు పార్కులను అభివృద్ధి చేసి వాటి నిర్వహణను పట్టించుకోవడం మరిచారు. నగరపాలక సంస్థ పరిధిలో 50కిపైగా మున్సిపల్ పార్కు స్థలాలు ఉన్నాయి. గత పాలక వర్గం పార్కులపై దృష్టి పెట్టి 25కిపైగా పార్కులను అభివృద్ధి చేసింది. తెలంగాణ చౌక్‌లోని సర్కస్ గ్రౌండ్‌ను ఆరు కోట్ల రూపాయలు వెచ్చించి మహాత్మా జ్యోతిబా ఫూలే పార్కుగా అభివృద్ధి చేసి 2020లో ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు.

నాలుగేళ్ల వరకు మున్సిపల్ ఆధ్వర్యంలో పార్కులు నిర్వహించి సాధారణ రుసుమును వసూలు చేశారు. ఇటీవల ఈ పార్కును లీజుకు ఇచ్చారు. పార్కు స్థలంలో ఇటీవల విద్యుత్ సబ్‌స్టేషన్ పనులు ప్రారంభించారు. మరోవైపు ప్రైవేట్ కార్యక్రమాలకు పార్కును వినియోగించడంతో పరిశుభ్రత లోపించింది. వాటర్ ఫాల్స్ పని చేయడం లేదు. ప్రైవేట్ కార్యక్రమాలు ఎక్కువ జరుగుతున్నాయని, ఆరోజుల్లో వాకింగ్ చేయడం కష్టంగా మారుతోందని వాకర్స్ వాపోతున్నారు. మల్టిపర్పస్ పార్కును దాదాపు 12 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేశారు. గత జనవరిలో ప్రారంభించారు. ఈ పార్కును కూడా ప్రైవేట్ వ్యక్తులకు లీజుకు ఇచ్చారు. ఈ రెండు పార్కులను లీజుకు ఇచ్చినప్పటికి అగ్రిమెంట్ ప్రకారం వసతులు, సౌకర్యాలు కల్పిస్తున్నారా... అని చూడాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉంటుంది. ఆ దిశగా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీ, అలకాపురికాలనీ, సప్తగిరికాలనీ, బ్యాంకుకాలనీ, జ్యోతినగర్ కాలనీ, రాంనగర్, బుట్టి రాజారాంకాలనీ, వావిలాలపల్లితోపాటు 22 పార్కులను కోట్ల నిధులు పెట్టి అభివృద్ధి చేశారు. ఆ పార్కులన్నీ నగర పాలక సంస్థ ఆధీనంలోనే కొనసాగుతున్నాయి. వాటికి వాచ్‌మన్, కేర్‌టేకర్, సెక్యూరిటీ గార్డు, ఒక పనిమనిషి కూడా లేక పోవడంతో వాటి ఆలనా పాలనా చూసేవారు లేకుండా పోయారు. రాత్రి వేళల్లో లైట్లు వేసే వారు లేక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు చెబుతున్నారు. పట్టించుకునే వారు లేక మొక్కలు, పచ్చిక ఎండి పోతున్నాయి. క్రీడా పరికరాలు దెబ్బతిన్నాయి. ఇప్పటికైనా అధికారులు ప్రతి పార్కుకు ఒక అధికారిని ఇన్‌చార్జిగా నియమించడంతోపాటు పార్కులోని చెట్లు, ఇతర ఆటవస్తువులు, నిర్వహణ కోసం సిబ్బందిని నియమించాలని నగరవాసులు కోరుతున్నారు.




## మెటా ఫండ్ ప్రొ యాప్ కేసులో నిందితుల అరెస్ట్

**విలేకరుల సమావేశంలో వివరాలు**


**వెల్లడించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల క్రైమ్,అక్టోబర్10, ప్రజాజ్యోతి: మెటా ఫండ్ ప్రో అనే యాప్ ను క్రియేట్ చేసి ఒక లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే మూడు లక్షల రూపాయలు వస్తాయని, అదేవిదంగా ఎక్కువ మందిని జాయిన్ చేపిస్తే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు విదేశీ యాత్రలు ఉచితంగా చేయవచ్చు అని గొలుసుకట్టు వ్యాపారం పేరుతో జగిత్యాలకు చెందిన

మిగతా 10లో...

ప్రేమను తిరస్కరించాడనే కోపంతో

## మీసేవ నిర్వాహకుడి దారుణ హత్య



రామగిరి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) : రామగిరి మండలంలో శు క్రవారం జరిగిన ఘటన జిల్లా ప్రజలను కుదిపేసింది. ప్రేమను తిరస్కరించాడనే కోపంతో ఓ మహిళ తన భర్త, బంధువులతో కలిసి ప్రేమించిన వ్యక్తిని హత్య చేయించిన ఘటన వెలుగులోకి వచ్చింది.

మిగతా 5లో...

# చిగురుమామిడి ఎంపీడీవో బి.మధుసూదన్‌కు షోకాజ్ నోటీసు

**మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలంటూ ఆదేశం**

**వివరణ ఇవ్వకపోతే చర్యలకు సిద్ధం**

**కలెక్టర్ హెచ్చరించినా, స్థానిక మంత్రి ప్రయత్నించినా అధికారి తీరు మారాలే..**

**ఇప్పటికైనా ఆ అధికారి బదిలీ అయ్యేనా..?**



**చిగురుమామిడి అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)** గ్రామపంచాయతీ ఎన్నికల వార్డు రిజర్వేషన్లలో తప్పిదాలు చేసినందుకు చిగురుమామిడి మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో బి. మధుసూదన్‌కు జిల్లా ప్రజా పరిషత్ కరీంనగర్ అధికారులు షోకాజ్ నోటీసు జారీ చేశారు. జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయం విడుదల చేసిన ఆదేశాల ప్రకారం, 3వ వార్డు చిగురుమామిడి గ్రామం 14వ వార్డు రెకొండ గ్రామం రిజర్వేషన్ వివరాలను తప్పుగా నమోదు చేయడంతో పాటు, గెజిట్ ప్రచురణ తర్వాత కూడా పొరపాట్లు సరిచేయడంలో నిర్లక్ష్యం వహించారని నోటీసులో పేర్కొన్నారు. పత్రంలో, గవర్నమెంట్ ఆదేశాల ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు వెనుకబడిన వర్గాలకు ఇవ్వాలని ఉన్నప్పటికీ, ఆయన తప్పుగా UR-Women, UR-W/M లుగా రికార్డు చేసినట్లు వివరించారు. గతంలో పంచాయతీ సెక్రటరీలు ఆయనపై మానసిక వేధింపులు, దుర్భాషలు వాడుతున్నారంటూ ఫిర్యాదు చేసిన విషయాన్ని కూడా అధికారులు గమనించినట్లు వెల్లడించారు. జిల్లా ప్రజాపరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సంతకం చేసిన ఈ నోటీసులో, మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని, లేనిపక్షంలో క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**కలెక్టర్ హెచ్చరించినా, స్థానిక మంత్రి ప్రయత్నించినా... అధికారి తీరు మారాలే..**

మహిళా కార్యదర్శుల పై బెదిరింపులు, జీతం కట్ లు, తప్పుడు ప్రచారంతో విసిగిపోతు న్నారంటూ ప్రజలు, ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేసారు. కలెక్టర్ హెచ్చరించినా, స్థానిక మంత్రి ప్రయత్నించినా అధికారి తీరు మారకపోవడం ఆందోళన కలిగించింది. సమస్యలు వినకపోవడం, కార్యాలయానికి హాజరు కాకపోవడం, మహిళా కార్యదర్శులను ఇబ్బందులు పెట్టడం, లంచాలు డిమాండ్ చేయడం, మీడియాను దగ్గర పెట్టుకొని తనకు అనుకూలంగా కార్యదర్శుల పై వ్యతిరేక వార్తలు రాపించి ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించేవాడు. ఆ వచ్చిన వార్త పెట్టి దీని పై వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసి మరుసటి రోజు కార్యదర్శులకు ఇస్తున్నాడు. మహిళా కార్యదర్శులను వేధిస్తున్నాడు అని గతంలో ఎంపిడివో పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ ఇప్పటికే హెచ్చరించినా ఫలితం లేకపోయింది. స్థానిక మంత్రి కూడా బదిలీకి ప్రయత్నించగా మరో నియోజకవర్గం "మాకు అలాంటి అధికారి వద్దు" అంటూ నిరాకరించింది. ఇప్పుడైనా ఈ అధికారి బదిలీ అయ్యేనా, ఆయన తీరు మారేన,వేచిచూడాలి.

# రైల్వే పెన్షనర్స్ న్యాయపరమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి

**రైల్వే పెన్షనర్స్ ఆధ్వర్యంలో ధర్నా**



**జమ్మికుంట అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** జమ్మికుంట రైల్వే స్టేషన్ ఆవరణలో ఏఐఆర్ఆర్ఎఫ్, ఎన్సిసిపిఏ, ఫోరమ్ ఆఫ్ నేషనల్ పెన్షనర్స్ అసోసియేషన్, ఎఫ్ ఓ సి పి ఏ పిలుపు మేరకు జమ్మికుంట బ్రాంచి ఆధ్వర్యంలో శుక్రవారం దర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జమ్మికుంట బ్రాంచ్ అధ్యక్షుడు, జాతీయ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ దాసరి రాజేశ్వర్ మాట్లాడుతూ... పెన్షనర్స్ కి పెన్షన్ వాలిడేషన్ బిల్లు 2025ను రద్దు చేయాలని, అందరికి పాత పెన్షన్ విదానాన్ని అమలు చేయాలని,8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేసి వెంటనే అమలు పరచాలన్నారు. కోవిడ్ సమయంలో నిలిపివేసిన 18 నెలల కరువు భత్యాన్ని వెంటనే చెల్లించాలని అన్నారు. లేని పక్షంలో రాబోవు కాలంలో వంతుల వారిగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆర్ పి డబ్ల్యు ఏ శాఖ కార్యదర్శి శీలం మల్లేశం మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కు రైలు ప్రయాణంలో రాయితీలను పునరుద్ధరించి పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి.వెంకటస్వామి, వైస్ ప్రెసిడెంట్ యం.డి ఖాజామొయినొద్దీనన్, ట్రెజరర్ యం.డి ఖాదర్ ఖాన్, బి.సాంబయ్య, అసిస్టెంట్ సెక్రటరీ ఎస్.రాజయ్య, ఎస్ పోచయ్య, ఎన్సిసిపిఏ లో భాగస్వాములైన తాప్రా జమ్మికుంట శాఖ అధ్యక్షులు గరిగే చంద్రయ్య, శీలం సారభధ్ర స్వామి, 100 మంది పెన్షనర్స్, ఫ్యామిలీ పెన్షనర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# సైబర్ సెక్యూరిటీ పై అవగాహన

**కోనరావుపేట ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి**



**కోనరావుపేట: అక్టోబర్.10(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో సైబర్ సెక్యూరిటీ రోడ్డు ప్రమాదాలపై అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ ఐ కే ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని వాహనాలకు ఇన్సూరెన్స్ ఉండాలని మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు రోడ్డు భద్రత నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వీటిని అతిక్రమిస్తే తమ ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు అలాగే ప్రస్తుతం జరుగుతున్న సైబర్ మోసాలపై వివరించారు ఇటీవలే బ్యాంకు అధికారుల మని ఆరోగ్య శ్రీ అధికారులమని తెలిపి పలువురు సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు బ్యాంకు ఖాతా వివరాలు ఓటీపీలు ఎవరితో పంచుకోవద్దని సూచించారు అలాగే డయల్ 100 పోలీస్ అత్యవసర సర్వీస్ గురించి వివరించారు ప్రజలు విపత్కర సమయాల్లో డయల్ 100 వినియోగించుకోవాలని పోలీసు వ్యవస్థ 24/7 ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు గ్రామాలలో ఏవైనా శాంతిభద్రతలు సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ఇందులో ఎవరి మధ్య వర్తిత్వం అవసరం లేదని సూచించారు

## పోలీసు సిబ్బందికి రేయిన్‌కోర్ట్స్ అందజేత



**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 10,(ప్రజాజ్యోతి):** వర్షాకాలం,చలికాలం సందర్భంగా విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి,హోం గార్డ్స్‌కు రేయిన్ కోట్లను,శీతాకాలపు స్వెటర్ లను పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం శుక్రవారం అందజేశారు,ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం,చలికాలం నేపథ్యంలో విధులు నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులదృశ్య సిబ్బందికి రేయిన్ కోట్లను,శీతాకాలపు స్వెటర్ లను అందజేసినట్లు తెలిపారు,విధి నిర్వాహణలో వీటిని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో అడిషనల్ డీసీపీ,భీంరావు,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రజినీకాంత్,శ్రీధర్ రెడ్డి హోం గార్డ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూ సేకరణ సమస్యలు త్వరితగతన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి)** కరీంనగర్ జిల్లా మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 563 నిర్మాణం కోసం భూసేకరణ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రెవిన్యూ డివిజనల్ అధికారులను ఆదేశించారు. భారత జాతీ య రహదారి సంస్థ, వరంగల్ ప్రాజెక్ట్ సంచాలకులు భరద్వాజ్, రెవి న్యూ డివిజనల్ అధికారులు మహేశ్వర్, రమేష్ బాబుతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమావేశం నిర్వహించారు. భూసేకరణకు సంబంధించి పెండింగ్లో ఉన్న అంశాలను గురించి చర్చించారు. ఈ సందర్భంగా పిడి భరద్వాజ్ పలు విషయాలు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా భూసేకరణలో ఉన్న సమస్యలన్నింటిని త్వరితగతిన పరిష్కరిం చాలని, భారత జాతీయ రహదారి సంస్థకు సహకరించాలని కలెక్టర్ సూచిం చారు. ఇందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావే శంలో రెవెన్యూ, నేషనల్ హైవే అథారిటీ అధికారులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ బాధితునికి అందజేత

**జమ్మికుంట, అక్టోబర్10(ప్రజాజ్యోతి):**




పోగొట్టుకున్న సెల్ ఫోన్ పోలీసులు వెతికి పట్టుకుని బాధితుడికి అందజేశారు. జమ్మికుంట పట్టణానికి చెందిన మహేష్ మహేందర్ తన ఫోన్ పోయిందని పోలీసు స్టేషన్ లో ఫిర్యాదుచేశాడు. సిఐ రామకృష్ణ గౌడ్ ఈ విషయంపై స్పందించి సీఈఐఆర్ పోర్టల్ లో ఫోన్ ఐఎంఈఐ నమోదు చేశారు. దీంతో ఫోన్ ఉన్న లోకేషన్ ఆధారంగా దాన్ని వెతికి పట్టుకుని మహేందర్ కు ఫోన్ ట్యాపింగ్ తిరిగి ఇచ్చారు. ఫోన్ అందజేసిన పోలీసులకు మహేందర్ కృతజ్ఞతలు తెలిపారు..

## పలు కుటుంబాలకు ధైర్యం చెప్పిన పుట్ట

రామగిరి, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి) :



రామగిరి మండలంలో పలు కుటుంబాలను పరామర్శించి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ధైర్యం చెప్పారు. రామగిరి మండలం రత్నాపూర్, రాంనగర్ గ్రామాల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శుక్రవారం పలు కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన జక్కుల ఆశాలు కుమారుడు, దాంక లింగయ్య భార్య ఓదెమ్మ, ఎరుకలి లింగయ్య అత్తమ్మ పోచమ్మ, గడ్డం సదానందం భార్య రాజేశ్వరి, కొండపర్తి రఘురాములు భార్య కమలమ్మ, పీట్ల రాజయ్య, పీట్ల రవి తల్లి సాయమ్మ, అల్లి రమేష్, అల్లి తిరుపతి తండ్రి అల్లి మల్లయ్య, అలాగే ముక్కెర శంకర్, ముక్కెర చిన్న గౌడ్ తల్లిదండ్రులు లక్ష్మయ్య, సుశీలమ్మ మృతి పట్ల సంతాపం తెలియజేశారు. అలాగే చేతికి గాయం అయిన మాజీ వార్డు మెంబర్ పంజా నర్మద అరుణ్‌ను పరామర్శించి ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు.

## ఎస్ జి ఎఫ్ పోటీలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గోల్డ్ మెడల్స్

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి ప్రతినిధి)



సిరిసిల్ల మండల స్థాయి ఎస్‌జిఎఫ్ పోటీలు రాజీవ్ నగర్ స్టేడియంలో గురు వారం రోజు నిర్వహించారు అండర్ 14 అండ్ అండర్ 17 పోటీలలో బంగారు ,వెండి పథకాలను సాధించారు. అండర్ 14 లాస్య 7th క్లాస్ బ్యాడ్మింటన్ లో ఫస్ట్ గోల్డ్ మెడల్ సాధించారు. ఎస్ అంకిత అండర్ 17 బ్యాడ్మింటన్ లో సిల్వర్ మెడల్, వి రోషిని 9th క్లాస్ గోల్డ్ మెడలు అండర్ 17 భవ్య శ్రీ సాధించారు .ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యా యులు చకినాల శ్రీనివాస్ బైరి రవీందర్ ,తిరుపతి, రాజగోపాల్ రెడ్డి, విజయలక్ష్మి, రాధిక, గోపి ,నిరోషా, విజయలక్ష్మి దేవయ్య, ఉపేందర్ గౌడ్ వ్యాయామ ఉపాధ్యాయుని దేవిడ్సన్ విద్యార్థులను అభినందించారు.

## బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించడాన్ని వ్యతిరేకించడం దారుణం

**- తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘ కార్యదర్శి శికారి గోపికృష్ణ**

కోరుట్ల అక్టోబర్ 10 ప్రజాజ్యోతి:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి, గవర్నర్‌కు బిల్లు పంపి జీవో నెంబర్ 9ను జారీ చేసింది. ఈ నిర్ణయం బీసీ సమాజానికి న్యాయం చేస్తుందని అన్ని వర్గాలూ ప్రశంసిస్తున్న వేళ, రెడ్డి జాగృతి సంఘం కోర్టును ఆశ్రయించడం తీవ్ర ఆగ్రహానికి గురి చేసిందని తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘ కార్యదర్శి శికారి గోపికృష్ణ అన్నారు. జగిత్యాల జిల్లా కోరుట్లలో వారు మాట్లాడుతూ "ఇది యావత్ బీసీ సమాజాన్ని అవమానించినట్లే భావించాలని ఆయన అన్నారు. ఈడబ్ల్యూఎస్ వర్గాలకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చినప్పుడు ఏ బీసీ నాయకుడైనా, ఏ సంఘమైనా కోర్టుకు వెళ్లలేదు. 8% లేని వర్గాలకు 10% రిజర్వేషన్ ఇచ్చినా బీసీలు నిశ్శబ్దంగా ఉన్నారు. ఇప్పుడు 52% పైగా ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వగా, కక్షతో రెడ్డి జాగృతి కోర్టుకు వెళ్లడం దుర్మార్గం." అని విమర్శించారు.బీసీ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధమవుతున్నాయని తెలిపారు. బీసీల ఓట్లతో గెలిచిన అగ్రవర్ణ నాయకులు ఇప్పుడు బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని దీనిని యావత్ బీసీ సమాజం గమనించాలి." అని బీసీ సంఘాల ప్రతినిధులు హెచ్చరించారు.ఆయన వెంట బీసీ సంఘ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపల్లి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 10( ప్రజాజ్యోతి)**

స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని జారీ చేసిన జీవో 9ని అడ్డుకోవడంపై తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుని సుంకరబోయిన మహేష్ ముదిరాజ్ పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కూనచ్చుల మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు కోర్టు చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జిలతో అంబేద్కర్ కు వినతి పత్రం అందజేశారు.తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీలు రాజకీయంగా 42శాతం రిజర్వేషన్ కోసం కాంగ్రెస్ పార్టీ అమలు పరుస్తున్న తరుణంలో రెడ్డి సామాజిక వర్గ నాయకుడు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసి అడ్డుకోవడం జరిగిందన్నారు.ఆరు శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గం రాజకీయంగా ఎమ్మెల్యేలు ఎంపీలు ఎంతమంది ఉన్నారో ఒకసారి ఆలోచన చేయాలన్నారు.అలాగే ఈ డబ్ల్యూ ఎస్ 2019లో అమలుపరిచినప్పుడు కేంద్ర క్యాబినెట్ లో గాని తెలంగాణ రాష్ట్రంలో గాని బీసీ నాయకులం ఎవరైనా అడ్డుకున్నారా…ఇప్పుడు బీసీలను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అనిప్రశ్నించారు. బీసీలు విద్య పరంగా,రాజకీయపరంగా ఎంతో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా



ఉపాధ్యక్షులు,ఏఎంసి చొప్పదండి మాజీ చైర్మన్ పురం రాజేశం ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు, ఏఎంసి గోపాలరావుపేట మాజీ చైర్మన్ మామిడి తిరుపతి ముదిరాజ్, జిల్లా కార్యదర్శి రామాంజనేయులు ముదిరాజ్ జిల్లా కార్యదర్శి గట్టు శ్రీధర్ ముదిరాజ్ అధికార ప్రతినిధి హౌటం సంపత్ ముదిరాజ్ అధికార ప్రతినిధి పిల్లి రవీందర్ ముదిరాజ్, జిల్లా నాయకులు పరశురాములు ముదిరాజ్, హౌసింగ్ బోర్డు అధ్యక్షులు నిమ్మల కిషన్ ముదిరాజ్, ముదిరాజులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు పరిశీలన

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), అక్టోబర్ 10:**

పెద్దపల్లి పట్టణంలోని చీకురాయి చౌరస్తా నుండి చీకురాయి మొదటి గేటు వరకు జరుగుతున్న నూతన డబల్ రోడ్డు పనులను శుక్రవారం రోజున మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ , స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని చౌరస్తా నుండి మొదటి రైల్వే గేట్ వరకు డబల్ రోడ్డు నిర్మాణ పనులు దాదాపు 3.5 కోట్ల రూపాయలతో పనులు మొదలు పెట్టడం జరిగిందని అన్నారు. మరోవైపు డ్రైనేజ్ నిర్మాణానికి 40 లక్షల రూపాయలు వెచ్చించడం జరుగుతుందని మొత్తం నాలుగు కోట్ల రూపాయలతో పెద్దపల్లి పట్టణానికి ముఖద్వారంగా ఈ యొక్క రోడ్డు నిర్మించడం జరుగుతుందని అన్నారు.

ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ నుండి వచ్చేందుకు వీలుగా మూలసాల,భోజన్నపేట నుండి పెద్దపల్లి వచ్చే వారికి సులువుగా ఉంటుందని ఈ డబల్ రోడ్డు పనులు దశలవారీగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు పెద్దపల్లి పట్టణంలో 40 కోట్ల పనులు దాదాపు పూర్తి కావస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లి పర్యటనకు వచ్చినప్పుడు 15 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అట్టి పనులను త్వరలో ప్రారంభిస్తామని అలాగే ముఖ్యమంత్రిని మరొక్క 50 కోట్ల రూపాయలు అడగడం జరిగిందని, వారు కూడా సానుకూలంగా స్పందించారని ప్రతినిధులు రాగానే పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో అమృత్ 2.0 పథకం కింద ఉపముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్నటువంటి పెద్ద మసీద్ వద్ద ఆర్డిఓ ఆఫీసులో 10 లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ , చందపల్లిలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద 5 లక్షల లీటర్ల సామర్థ్యం గల నూతన వాటర్ ట్యాంకులు నిర్మించడం జరుగుతుందని పెద్దపల్లి పట్టణ ప్రజలకు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని పెద్ద మసీద్ వద్ద నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ పనుల నేపథ్యంలో కొంత తాగునీటికి ఇబ్బందులు వస్తాయని దయచేసి పెద్దపల్లి పట్టణ ప్రజలు సహకరించాలని అన్నారు.

అలాగే పెద్దమ్మ నగర్ నుండి షమీం కిరాణం వరకు అదేవిధంగా తెలుగువాడ స్మశానవాటిక నుండి చందపల్లి కెనాల్ వరకు డివైడర్ పనులు పూర్తి చేసుకోవడం జరుగుతుందని త్వరలోనే డివైడర్లు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పెద్దపల్లి పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని వారికి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప మున్సిపల్ ఏఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్, కిరణ్ మున్సిపల్ సిబ్బంది మాజీ కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం అమలు చేయాలి

**కొడిమ్యాల,అక్టోబర్ 10,(ప్రజాజ్యోతి):**బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించటంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని వెంటనే బీసీ లకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సామాజిక కార్యకర్త బింగి మనోజ్ కుమార్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో అఖిలపక్ష రాజకీయ పార్టీలు,కుల సంఘాలు,యువకుల ఆధ్వర్యంలో బీసీ బంద్ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అనాది నుండి బీసీ వర్గాల పైనా చిన్నచూపు కొనసాగుతుందని తెలిపారు.బీసీల 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.



## నేడు పవర్ కట్

**కొడిమ్యాల,అక్టోబర్ 10,(ప్రజాజ్యోతి):**

మండలంపూడూర్‌సబ్‌స్టేషన్‌పరిధిలోన్పూడూర్,చెప్యాల,నాచుపల్లి,నర్సింప ులపల్లి,అరెపల్లి,అప్పారావుపేట,గౌరాపూర్ గ్రామాల్లో ఉదయం 11 గంటల నుండి 2 గంటల వరకు.. కొడిమ్యాల సబ్ స్టేషన్ పరిధిలోని కొడిమ్యాల,రామకిష్టాపూర్,కొండాపూర్,చింతల్లపల్లి గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు కొడిమ్యాల,పూడూర్ ఏఈ లు రఘునాథ్,నగేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

## ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న వివాహిత

### భర్త జైల్లో ఆర్థిక సమస్యలతో మనస్థాపం

**మల్యాల ,అక్టోబర్ 10, ప్రజా జ్యోతి:** భర్త జైల్లో ఉన్నాడని, ఒంటరితనం ఆర్థిక సమస్యల తో మనస్తాపం చెంది ఓ వివాహిత ఉరివేసుకున్న ఘటన మల్యాల మండలం నూకపెల్లి అర్బన్ కాలనీలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నూకపల్లి అర్బన్ కాలనీకి చెందిన అన్వర్ బేగం తన భర్త అబ్దుల్ రషీద్ కొన్ని నెలలుగా జైల్లో ఉంటున్నాడని ఒంటరితనం ఆర్థిక సమస్యలతో బాధపడుతూ ఉండేది. గురువారం తన రూములో సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని ఉండడాన్ని గమనించిన కొడుకు మహమ్మద్ అఖిల్ ఉరి నుండి దింపి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడు. ఆస్పత్రిలో వైద్యులు పరీక్షించి ఆమె మరణించినట్లు నిర్ధారించారు. మృతురాలి కొడుకు అఖిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.



## బిజెపిలో పలువురు చేరిక

**బీర్ పూర్, అక్టోబర్ 10, (ప్రజాజ్యోతి):**

జగిత్యాల నియోజకవర్గంలోనీ జగిత్యాల రూరల్, రాయికల్, బీర్ పూర్, సారంగపూర్ మండలాల పలు గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో చేరగా వారికి భోగ శ్రావణి, జిల్లా నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ... రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో జగిత్యాల నియోజకవర్గంలో అత్యధిక స్థానాల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్ లను గెలిపించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, మాజీ జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి, జగిత్యాల రూలర్ మండల్, రాయికల్, బీర్ పూర్, సారంగాపూర్ మండలాల అధ్యక్షులు రమేష్, ఆకుల మహేష్, ఆడెపు నర్సయ్య, రేంటం జగదీష్, జిల్లా కార్యదర్శిలు పాత రమేష్, సాంబరి కళావతి మరియు జిల్లా, మండల పదాధికారులు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటనలో నిందితునికి 8 సంవత్సరాల జైలు శిక్ష

**జగిత్యాల క్రైమ్, అక్టోబర్ 10,ప్రజాజ్యోతి:**
కేసు వివరాలు ఇలా ఉన్నాయి నిజామాబాద్ జిల్లా, రెంజెర్ల మండలం,వీరన్నగుట్ట గ్రామ ను కి చెందిన ర్యాపని చెన్నయ్య యొక్క కూతురు గుంబే పావని గంగామణి ని జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిదిలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గుంబే భానుతో వివాహం జరిగింది. కొంత కాలం తరువాత భాను 20,000 రూపాయల అదనపు కట్నం తీసుకొని రమ్మని పావని ని శారీరకంగా, మానసికంగా వేదించసాగాడు.కుల పెద్దలు సమక్షం లో పంచాయితీ జరిపిన భాను ప్రవర్తనలో మార్పు రాకపోగా పావని ని మరింత వేధించడం మొదలుపెట్టాడు. ఈ యొక్క వేధింపులు భరించలేక పావని గంగామణి తన జీవితం పై నిరాశతో 2019 మే 3 రోజున ఉదయం 10:00 గంటలకు లక్ష్మీపూర్ తన అత్తమామ ఇంట్లో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకోగా ఆసుపత్రికి తరలించే మార్గమధ్యలో చనిపోవడం జరిగింది.మృతురాలి తండ్రి ర్యాపని చెన్నయ్య ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి నిదితుడు అయిన గుంబే భాను 30వయసు ను అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన తరువాత నిందితుని పై నేరం రుజువు కావడం తో అతనికి 8 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి, జగిత్యాల రత్న పద్మావతి శుక్రవారం రోజు తీర్పు వెలువరించారు.
పై కేస్ లో నిందితుడికి శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## పదవి విరమణ పొందిన హెూంగార్డ్‌కు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు

**జగిత్యాల క్రైమ్, అక్టోబర్ 10,ప్రజాజ్యోతి:**
జగిత్యాల జిల్లా పోలీస్ శాఖలో హెూంగార్డ్ గా గత 40 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న హెూంగార్డు అంజయ్య ను శుక్రవారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.సుధీర్ఘ కాలంగా పోలీస్ శాఖ




లో విధులు నిర్వహించి సేవలు మరువమని అన్నారు.పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు.ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని అన్నారు.

## రైతులు బావుల వద్ద తడిసిన చేతితో స్టార్టరును తాకవద్దు

### విద్యుత్ ప్రమాదాల నివారణ - విద్యుత్ అధికారుల సూచనలు

**బీర్ పూర్, అక్టోబర్ 10, (ప్రజాజ్యోతి):**
బీర్ పూర్ మండలంలోని కోల్వాయి గ్రామంలో శుక్రవారం పొలం బాట కార్యక్రమాని ఏ.డి.ఈ సింధు శర్మ, విద్యుత్ శాఖ సహాయక అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ రైతులతో ముఖాముఖి అయ్యి వారికి కెపాసిటర్ వినియోగం వల్ల వచ్చు లాభాల్ని మరియు విద్యుత్ ప్రమాదాల నివారణ, ఇనుప స్టార్టర్ డబ్బాల తొలగింపు ప్లాస్టిక్ డబ్బాలు పెట్టుకోవాలని రైతులకు అవగాహన కల్పించినారు. ఏ.డి.ఈ సింధు శర్మ మాట్లాడుతూ రైతులు బావుల వద్ద తడిసిన చేతితో స్టార్టరును తాకవద్దు మరియు విద్యుత్ అంతరాయం లో ఎటువంటి లోపాలు ఎదురైనా సంబంధిత అధికారులకు వెంటనే తెలియజేయాలని తెలియజేశారు. ఇట్టి సమావేశంలో సబ్ ఇంజనీర్ రాకేష్, లైన్




ఇన్స్పెక్టర్ రామచంద్రం, లైన్మెన్ సతీష్, శేఖర్, సంపత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జగిత్యాల పట్టణ పలు వార్డుల్లో పరిసర గ్రామలలో విద్యుత్ సరఫరా నిలిపివేత


### డివిజనల్ ఇంజనీర్ కే.గంగారాం

**జగిత్యాల, అక్టోబరు10, ప్రజాజ్యోతి:**
జగిత్యాల పట్టణ పరిధిలోని పలు ఏరియా లలో విద్యుత్ మెంటేనేన్స్ దృష్ట్యా 2025 అక్టోబర్11 రెండవ శనివారం ఉదయం 09.00 గంటల నుండి 11:30 గంటల వరకు జగిత్యాల 33/11 కెవి విద్యానగర్ సబ్‌స్టేషన్ మెయింటనెన్స్ దృష్ట్యా జగిత్యాల పట్టణం లో గల జగిత్యాల టౌన్2 సెక్షన్ పరధిలోని పాత బస్టాండ్ ,విద్యానగర్, ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల రోడ్, రాజీవ్ చౌక్, ధర్మపురి బై పాస్ రోడ్, గాయత్రి దేవాలయం ప్రాంతం, గొల్లపల్లి రోడ్, తాతమ్మ గుడి ప్రాంతం,విజయపురి, దయాల్ నగర్, బై పాస్ రోడ్, సీతారాం నగర్ కాలనీ,శంకులపల్లి, బీరయ్య గుడి ప్రాంతం,కొత్తవాడ,హనుమాన్‌వాడ, గంజ్ స్ట్రీట్, టవర్ సర్కిల్, ఖాజీపురా ప్రాంతం, ఉస్మాన్‌పురా, హజారీ వీధి, సుతారిపేట్, వంజరివాడ, లడ్డు ఖాజా చౌరస్తా శివ వీధి ,పాత బస్టాండ్ ,అన్నపూర్ణ చౌరస్తా,విద్యానగర్ ,మిషన్ కాంపౌండ్,బ్రాహ్మణ



వాడ,సివిల్ ఆసుపత్రి,తహసిల్ చౌరస్తా,తిప్పన్నపేట్, గోపాల్రావుపేట, పెర్కపల్లి గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును కావునా వినియోగదారులు సహకరించగలరు అని అధికారులు కోరారు.అలాగే టౌన్ 3 సెక్షన్ పరిధిలోని 33/11కెవి హౌసింగ్ బోర్డు సబ్ స్టేషన్ నెల వారి మెంటేనెన్స్ కారణంగా అన్ని ఫీడర్లపై అనగా తీన్ కని చౌరస్తా,పెద్ద మసీదు, కటికే వాడ ,మంచి నీళ్ళ బావి,ఇస్లాం పుర, గాంధీనగర్, తెనుగువాడ దగ్గులమ్మ గుడి,ఉస్మాన్ పుర,మహబూబ్,రహ్మత్ పుర,జెండా మహిళ,ప్యారా బాయ్, గోరేమియా, ఖిలా గడ్డ తులసి నగర్ , వాణినగర్ హౌసింగ్ బోర్డు ,ఎలుక బావి ఏరియాలో విద్యుత్ సరఫరా లో శనివారం రోజున ఉదయం 10:00 నుండి 11:30 గంటల వరకు అంతరాయం ఏర్పడును కావున వినియోగదారులు గమనించి మాతో సహకరించ గలరు అని కె.గంగారం డివిజనల్ ఇంజినీర్ జగిత్యాల వారు తెలిపారు.

# ప్రేమను తిరస్కరించాడనే కోపంతో మీసేవ నిర్వాహకుడి దారుణ హత్య

**రామగిరి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండలంలో శుక్రవారం జరిగిన ఘటన జిల్లా ప్రజలను కుదిపేసింది. ప్రేమను తిరస్కరించాడనే కోపంతో ఓ మహిళ తన భర్త, బంధువులతో కలిసి ప్రేమించిన వ్యక్తిని హత్య చేయించిన ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం – న్యూ మారేడుపాక గ్రామానికి చెందిన కోట చిరంజీవి (35) పోతన కాలనీలో మీసేవ సెంటర్ నిర్వహిస్తూ జీవనం సాగించేవాడు. ఆరు సంవత్సరాల క్రితం ఆయన భార్య మరణించింది. ఈ క్రమంలో, పెంచికల్పేట్ గ్రామానికి చెందిన పొలవేన సంధ్యారాణి అనే మహిళ (ఇద్దరు పిల్లల తల్లి) కంప్యూటర్ నేర్చుకోవడం కోసం చిరంజీవి సెంటర్‌కు వచ్చేది. అప్పట్లో ఇద్దరూ క్లాస్మేట్లు కావడంతో పరిచయం మళ్లీ దగ్గరైంది. కాలక్రమంలో సంధ్యారాణి చిరంజీవిపై మమకారం పెంచుకొని, తన భర్తను, పిల్లలను వదిలి వస్తానని, ఇరువురం వివాహం చేసుకుని కలిసి ఉందామని ఒత్తిడి చేసిందట. అయితే చిరంజీవి ఆమె అభ్యర్థనను తిరస్కరించాడు. కాగ శుక్రవారం సంధ్యారాణి చిరంజీవిని ఫోన్ చేసి, తాను పనిచేస్తున్న రామగిరి డిఆర్డివి టీసెర్ప్ కార్యాలయానికి రావాలని పిలిపించగా ఒక్కడే వెళ్లిన చిరంజీవిని ఆమె భర్త కుమార్, అన్న అనవేన నరేష్, తండ్రి మల్లయ్య, బంధువు పిడుగు చందులతో కలిసి చిరంజీవిపై దాడి చేసి, తలపై బలంగా కొట్టి హత్య చేసినట్లు మృతుడు చిరంజీవి తమ్ముడు రామ్ చరణ్ (29) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు రామగిరి ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

# రూ.10 వేలు లంచం తీసుకుంటూ ఏసిబికి పట్టుబడ్డ పంచాయతీ కార్యదర్శి



**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో,అక్టోబర్ 10,(ప్రజాజ్యోతి):** ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన పంచాయతీ కార్యదర్శి లంచం తీసుకుంటూ శుక్రవారం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ పోతుల విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గంగాధర మండలం మధురానగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్మధురానగర్ గ్రామానికి చెందిన గంగాధర శ్రీకాంత్ అనే వ్యక్తి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోగా బిల్లు మంజూరి చేయడానికి రూ. 10 వేలు డిమాండ్ చేసాడు,దీంతో బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు.శుక్రవారం ఏసీబీ అధికారులు ముందస్తుగా శ్రీకాంత్ కు డబ్బులు అందించి గ్రామ కార్యదర్శికి ఇస్తుండగా వల పన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.కార్యదర్శిని అదుపులోకి తీసుకున్నామని శనివారం ప్రత్యేకన్యా యమూర్తి ముందు హాజరుపరిచను న్నట్లుడీఎస్పీ తెలిపారు. ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగిన సందర్భంలో చట్టం ప్రకారం చర్య తీసుకోవడానికి ప్రజలు ఏసీబీ యొక్క టోల్ ఫ్రీ నంబర్ను అంటే 1064ను సంప్రదించాలని డిఎస్పి కోరారు.ఈ దాడుల్లో ఏసీబీ ఇన్స్పెక్టర్ తిరుపతి,కృష్ణ కుమార్ పున్నం చందర్,సిబ్బంది పాల్గొన్నారు.

# జస్టిస్ బి.ఆర్ గవాయ్ పై దాడి చేసిన వ్యక్తిని ఉరితీయాలి

- దేశ న్యాయవ్యవస్థ తో పాటు భారత రాజ్యాంగం పైన దాడిగా భావిస్తున్నాం
- ఈనెల 13,న జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన
- ఈనెల 17, న జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో నిరసన ర్యాలీలు నిర్వహిస్తాం
- మ్మార్పీఎస్, ఎంఎస్పీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టు పెల్లి లక్ష్మణ్



**కోరుట్ల అక్టోబర్ 10 ప్రజాజ్యోతి:** భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి. ఆర్. గవాయ్, గారి పైన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, దాడి చేసిన వ్యక్తిని ఉరితీయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లక్ష్మణ్ మాట్లాడుతూ దేశంలో న్యాయాన్ని కాపాడే ప్రధాన న్యాయమూర్తి పై ఈ రకమైన దాడులకు పాల్పడితే సామాన్యుల పరిస్థితి ఏమిటని అన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం కావద్దని అన్నారు దాడికి పాల్పడిన మరియు వాళ్ళ ఆయన వెనుకున్న వారిపై లోతైన విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 13,న సోమవారం అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన మరియు 17,న అన్ని మండల కేంద్రాలలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు, చేపట్టి ప్రదర్శన అనంతరం ఆయా తాసిల్దారులకు, వినతి పత్రం సమర్పిస్తామని అన్నారు. అలాగే ఈనెల 22,న హైదరాబాద్ నగరంలో పెద్ద ఎత్తున భారీ నిరసన ర్యాలీ ప్రదర్శన ఉంటుందని అన్నారు. పట్టణంలో భారతదేశానికి స్వతంత్రం వచ్చి 78, సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు, ప్రతిచోట కుల వివక్ష కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతటి పెద్ద హోదాలో ఉన్న దళిత వ్యక్తులకు ఎక్కడో ఏదో ఒక ప్రాంతంలో అవమానం జరుగుతుందని అన్నారు. ప్రధాన న్యాయమూర్తి పైన దాడి జరగడం దేశం లో జరుగుతున్న పరిణామాలకు నిదర్శనం అని అన్నారు. దేశం లోని మనువాదులు దళితులను అనుగదొక్కాలనే కోణంలో ఆలోచిస్తున్నారని ఆరోపించారు.. రాజకీయంగా ఇతర రంగాలలో ఉన్న వారిని కూడా అవ మానించడం జరుగుతుందని అన్నారు. దళితులను అవమానిస్తే యావజ్జీవ కారాగారా శిక్ష, ఉరిశిక్ష, అమలు అయ్యే విధంగా “చట్టం” తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన మూరు?న్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో పాముల కలకలం

**- విద్యార్థులకు తప్పిన ప్రమాదం**

**మల్లాపూర్ అక్టోబర్ 10,ప్రజాజ్యోతి:**మండలంలోని హుస్సేన్ నగర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పాములు కలకలం సృష్టించాయి. శుక్రవారం మధ్యాహ్న భోజన సమయంలో పాఠశాలలోని 3వ తరగతి గదిలోకి రెండు పాములు రావడాన్ని గమనించిన విద్యార్థులు బయటకు పరిగెత్తడంతో ప్రమాదం తప్పింది. గమనించిన ఉపాధ్యాయులు విద్యార్థులను అప్రమత్తం చేసారు. మధ్యాహ్న భోజన కార్మికులతో పాములను చంపించారు. పక్కనే అంగన్‌వాడీ కేంద్రం కూడా ఉండటంతో గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. పాఠశాల ఆవరణలో చెట్లు, పొదలు, గడ్డితో కూడుకుని పాఠశాల చుట్టూ అపరిశుభ్రంగా ఉండడంతో తరగతి గదిలోకి పాములు చేరినట్లు తెలుస్తోంది.

# ఎస్జీటీ పోస్టులను తగ్గించడం సరికాదు




**జమ్మికుంట, అక్టోబర్10 ( ప్రజాజ్యోతి ):** ప్రాథమిక పాఠశాలల్లో ఖాళీగా ఉన్నటువంటి ఎస్జీటీ పోస్టులను భర్తీ చేయకుండా , మిగులుగా ఉన్నాయనే ఉద్దేశంతో ఎస్జీటీ పోస్టులను తగ్గించి వాటి స్థానంలో ఉన్నత పాఠశాలలో 1803 పిఈటీ పోస్టులుగా, 260 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులకు కేటాయించాలనే ప్రతిపాదనను జమ్మికుంట మండల ఎస్జిటి ఫోరం వ్యతిరేకిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జమ్మికుంట ఎం ఆర్ సి భవనం వద్ద శుక్రవారం ఎస్జిటి టీచర్లు మాట్లాడుతూ... ప్రైమరీ పాఠశాల ఉనికిని కోల్పోవడం కోసం ప్రభుత్వం చర్యలకు పాల్పడడం చాలా దారుణమైన విషయమని, విద్యా వ్యవస్థలో ప్రాథమిక దశ చాలా ప్రాముఖ్యమైనదని అన్నారు. ఇంటి నిర్మాణానికి పునాది ఎంత గట్టిదో విద్యలో ప్రాథమిక పాఠశాలలో తరగతికొక ఉపాధ్యాయుని ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయున్ని పోస్టులు మంజూరు చేసి ప్రాథమిక పాఠశాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్జిటి ఐక్యవేదిక కన్వీనర్ గుడిమళ్ల బలరాం, సభ్యులు దెబ్బేట రవీందర్, నాగరాజు, మేదుదుల నాగరాజు, రాజిరెడ్డి కుమారస్వామి, విజయ్ ,సురేష్ ,రాజు, సారంగం, అంజన్ ప్రసాద్, ప్రసాద్ ,వేణుగోపాల్ ,తిరుపతి, రాహుల్, ప్రవీణ, రాణి, సంధ్యారాణి ,సంధ్య, శిరీష, సుమీర, హర్షియా, రాగిణి ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ అన్నదాన ట్రస్టుకు విరాళం



**వేములవాడ, అక్టోబర్ 10, (ప్రజాజ్యోతి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని అన్నదాన ట్రస్టుకు హైదరాబాద్ సోమాజిగూడకు చెందిన నీలగిరి శంకరరావు కుటుంబ సభ్యులు రూ. 1,11,111 విరాళం అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డీఈ రఘునందన్, ఏఈఓ శ్రవణ్ కుమార్, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సభ్య సమాజం తలదించుకొనే ఘటన

- మతిస్థిమితం లేని మహిళపై అత్యాచారం
- అత్యాచారం చేస్తుండగా తీసిన వీడియో నెట్ ఇంట్లో వైరల్
- గర్భం దాల్చిన మతిస్థిమితం లేని మహిళ
- స్థానికుల చొరవతో సఖి కేంద్రానికి

**మల్యాల,అక్టోబర్ 10, ప్రజా జ్యోతి:** సభ్య సమాజం తలదించుకునే ఘటన మల్యాల లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆడవారిని దేవత మూర్తులుగా కొలిచే సమాజంలో ఒక మతిస్థిమితం లేని మహిళపై అత్యాచారం చేసి గర్భవతిని చేసిన ఘటన మల్యాలలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గత ఎనిమిది నెలలుగా మతి స్థిమితం లేని మహిళ మల్యాలలో అటు ఇటు తిరుగుతూ ఉండేది. మతిస్థిమితం లేని మహిళపై కన్నేసిన కొంతమంది ఆకతాయిలు పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డట్లు వినికిడి. ఆ మహిళకు ఎలాంటి షెల్టర్ లేకపోవడంతో మార్కండేయ గుడి సమీపంలో గల బస్టాండ్ లో రాత్రి వేళలో నిద్రిస్తూ ఉండేది. అయితే కొన్ని నెలల క్రితం ఆ మహిళ నిద్రిస్తున్న సమయంలో ఒక వ్యక్తి ఆమెపై అత్యాచారానికి పాల్పడుతుండగా ఒక వ్యక్తి సెల్ ఫోన్ లో వీడియో తీసి నెట్ఇంట్లో వదలడంతో ఆ వీడియో వైరల్ గా మారింది. శుక్రవారం బ్లాక్ చౌరస్తా సమీపంలో ఓ కుర్చీపై నీరసంగా కూర్చున్న మతిస్థిమితం లేని మహిళను గమనించిన కాంగ్రెస్ నాయకుడు తాళ్ల హరినాథ్ సఖి కేంద్రానికి సమాచారం అందించారు. మల్యాల కు చేరుకున్న సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటివ్ లావణ్య ఆశా వర్కర్ల సహాయంతో మతిస్థిమితం లేని మహిళ గర్భం దాల్చినట్లు గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం అందించి సఖి కేంద్రానికి తరలించారు. తన వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేయగా తన గ్రామం మేడిపల్లి చెప్పింది. ఇట్టి విషయంపై మేడిపల్లి ఎస్సై కి ఫోన్ చేసి అడగగా ఏలాంటి మిస్సింగ్ కేసు తన పేరు మీద నమోదు కాలేదని తెలిపినట్లు లావణ్య తెలిపారు. స్థానికంగా ఉన్న అంగన్వాడి టీచర్ సహాయంతో ఆ మహిళ మేడిపల్లి కి చెందిన సుజాతగా గుర్తించి తన కుటుంబానికి అప్పగించే ప్రయత్నం చేస్తున్నట్లు సఖి అడ్మినిస్ట్రేటివ్ లావణ్య తెలిపారు.

## బీసీలకు తీరని అన్యాయం,14న రాష్ట్ర బంద్



**ముస్తాబాద్: అక్టోబర్ 10( ప్రజా జ్యోతి ).**బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ సంఘం అధినేత ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు 14వ తేదీన రాష్ట్ర బంద్ పిలుపు ఇవ్వడం జరిగిందని బీసీ సంఘం యువజన జాతీయ కార్యదర్శి ఇడిగుల సురేష్ బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిగురు వెంకన్న తెలిపారు జిల్లా మండల కేంద్రము లో బీసీ నాయకులు అందరు బంద్ విజయవంతం చేయాలనీ తెలిపారు,12వ తేదీన బీసీ సభ ఉన్నందున అందరూ హాజరు కావాలని కోరారు.ఈ కార్యములో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాకాల శ్రీకాంత్ అధికార ప్రతినిధి మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## టేకుర్తి మోడల్ స్కూల్ లో క్రీడా దుస్తుల పంపిణీ

**-సొంత నిధులతో దుస్తులు అందించిన గోలి పద్మజ**

**-అభినందించిన ప్రిన్సిపాల్ అయిలయ్య**




**ఇల్లందకుంట,అక్టోబర్10( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట మండలం టేకుర్తి మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు గోలి పద్మజ ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి రాములు నాయక్ హాజరై ప్రిన్సిపాల్ అయిలయ్య తో కలిసి దుస్తులు పంపిణీ చేశారు. ఇదే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు గోలి పద్మ 25 వేల రూపాయలు తన సొంత ఖర్చుతో విద్యార్థులకు ఈ దుస్తులు అందించడం పట్ల ప్రిన్సిపాల్ అయిలయ్య అభినందించారు. ఎంఈఓ రాములు నాయక్ మాట్లాడుతూ పిల్లలకు తన సొంత ఖర్చుతో దుస్తులు పంపిణీ చేయడం వారి దాతృత్వానికి నిదర్శనమన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అయిలయ్య, ఇంచార్జి ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒక్క బైక్ పై 277 చలాన్లు

**-అవక్కైనా ట్రాఫిక్ పోలీసులు**

**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 10,ప్రజాజ్యోతి:**
ఒకటి కాదు రెండు కాదు ఓ బైక్‌పై ఏకంగా 277 చలాన్లు పెండింగ్‌లో ఉన్నాయి.శుక్రవారం కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు.అటుగా వచ్చిన గోదాం గడ్డకు చెందిన అబ్దుల్ ఖయ్యూమ్ అనే వ్యక్తి బైక్ నంబర్ టీఎస్ 02 ఈఎక్స్ 1395 ఆధారంగా ఆన్‌లైన్‌లో తనిఖీ చేయగా 277 చలాన్లు పెండింగ్‌లో ఉన్న విషయం వెలుగుచూసింది.ఐదు సంవత్సరాలకు పైగా 277 పెండింగ్ ట్రాఫిక్ చలాన్లు పేరుకుపోయిన ఆ మోటార్ సైకిల్‌ను తనిఖీల్లో స్వాధీనం చేసుకున్నారు.ఈ వాహనంపై మొత్తం రూ. 79,845 జరిమానా బకాయి ఉన్నట్లు గుర్తించి, వెంటనే దానిని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు,ట్రాఫిక్? నిబంధనల ఉల్లంఘనలకు నియంత్రించేందుకు ప్రభుత్వం పోలీసు శాఖ ఎన్ని చర్యలు తీసుకుంటున్నా కొందరు వాహనదారులు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. ట్రాఫిక్? రూల్స్ ను అసలు పాటించడం లేదు.



## మండలంలో పలు గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ముస్తాబాద్: అక్టోబర్ 10 ( ప్రజా జ్యోతి ):**
ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి, నర్సింలు,చే వడ్ల కోనుగోలు కేంద్రాలు ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, హాజరైనారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అన్నారువరి కోతలు పూర్తిస్థాయిలో మొదలుకాకముందే ఏర్పాటు చేస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.రైతులారా దళారుల , ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి వడ్లను మిల్లర్లకు గాని ఇతర దళారులకు అమ్ముకోవద్దు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేస్తుంది మద్దతు ధర చెల్లిస్తుంది ఎవరు అధైర్య పడవద్దు అని హామీ



ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు రైతులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుడా చైర్మన్ ని సన్మానించిన దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు

**జమ్మికుంట, అక్టోబర్10 ( ప్రజాజ్యోతి ):**
హన్మకొండ కాకతీయ అర్బన్ డెవల్మెంట్ అథారిటీ చైర్మన్ ఇనుగాల వెంకట్ రామ్ రెడ్డి ని ఆయన ఛాంబర్ లో ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదహపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, హుజురాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి సందీప్, ఉప్పుల అమరేందర్ రెడ్డి, వేణు చారి తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి నాయి బ్రాహ్మణ సంఘం క్షీరాభిషేకం

**మంథని, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):**
నాయి బ్రాహ్మణ సేవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.మంథని లో నాయి బ్రాహ్మణ సేవ సంఘం భవనం నిర్మాణం కోసం మంత్రి శ్రీధర్ బాబు రూ. 20 లక్షలు మంజూరు చేయించారు. దీంతో మంత్రి శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలుపుతూ మంథని అంబేద్కర్ చౌరస్తాలో క్షీరాభిషేకం చేశారు. అనంతరం జిల్లా ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, నాయి బ్రాహ్మణ రాష్ట్ర సంఘం నాయకులు గొల్లపల్లి రాయమల్లు, మంథని సీనియర్ నాయకులు మంథని వేణుగోపాల్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మంథని నియోజకవర్గంలో మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలోబీసీ సంఘాలకు సంబంధించి ప్రతి ఒక్క సంఘానికి నిధులు మంజూరి చేపిస్తున్నట్లు తెలిపారు. మంత్రి ఆలోచన విధానంతోనే ప్రతి ఒక్క కులానికి, ప్రతి ఒక్క సంఘానికి వాళ్ళు ఏదైనా కార్యక్రమం చేసుకుంటే ఇబ్బందులు లేకుండా ఆ సంఘానికి సంబంధించిన ఫంక్షన్ హాల్ లోనే గౌరవంగా జరుపుకోవాలని, ఏ కార్యక్రమమైనా చాలా పెద్ద ఎత్తున జరుపుకోవాలనే ఆలోచన విధానంతోనే మంత్రి ప్రతి ఒక్క సంఘానికి భవనం కోసం సాంక్షన్ చేయించడం జరుగుతుందన్నారు.నాయి బ్రాహ్మణ సేవ సంఘం భవనం నిర్మించుకొని కమ్యూనిటీ హాల్ గా, అన్ని రకాలుగా మా నాయి బ్రాహ్మణ సేవ సంఘం కు ఉపయోగపడేటట్టుగా చేసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.ఇచ్చిన మాట ప్రకారం ఎక్కడ ఏ అభివృద్ధి విషయంలోనైనా కూడా ముందుండి



శ్రీధర్ బాబు చేస్తున్నారని అన్నారు.అణగారిన వర్గాలను ఆదుకున్న ఘనత మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు దక్కుతుందన్నారు.నాయి బ్రాహ్మణ సేవ సంఘం భవనానికి నిధులు కేటాయించిన మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు కు ఎంతో రుణపడి ఉంటామని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని రామ్ చందర్, విష్ణుభక్తుల రఘు, మంథని రమేష్, మంథని సతీష్, విష్ణు భక్తుల భాను, మంథని లక్ష్మణ్, మంథని సాగర్, మంథని శ్రీనివాస్, మంథని కిషన్, మంథని సదాశివ్, మంథని సది, సమ్మెట చంద్రశేఖర్, మంథని సాయికుమార్, మంథని సూరి, మంథని ప్రదీప్, అడ్డూరి సాయి కిరణ్, అడ్డూరి చరణ్, మంథని వంశీ, వొల్లాది లక్ష్మణ్, విష్ణు భక్తుల శరత్, సిలువేరు సతీష్, కాంగ్రెస్ నాయకులు గోటికార్ కిషన్, ఊదరి శంకర్, రవితేజ గౌడ్, ఆరెల్లి కిరణ్ గౌడ్, అజీం ఖాన్, దోరగొర్ల శ్రీనివాస్, మంథని శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ


**వేములవాడ, అక్టోబర్ 10, (ప్రజాజ్యోతి):**
వేములవాడ పట్టణంలో ఇటీవల మరణించిన కంకణాల శ్రీనివాస్ కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి శుక్రవారం పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మాజి ఎంపీటీసీ ఐలవేణి రాజేందర్, గుడిసె దేవరాజు, క్రాంతి, విజయ్, రవి తదితరులు ఉన్నారు.



# వీణవంకలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు

**– ఓటుచోరీపై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రణవ్**

**జమ్మికుంట, అక్టోబర్10 ( ప్రజాజ్యోతి ):** ప్రజాస్వామ్య వ్యవస్థకి మూల కారణమైన ఓటు హక్కును బీజేపీ ప్రభుత్వం హరిస్తుందని,దీనిపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పోటీ చేస్తున్నారని,ఆ పోరాటానికి హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ముందు వరసలో ఉంటుందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం వీణవంక మండల కేంద్రంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ వీణవంకలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం పట్ల సంతోషంగా ఉందని ప్రజలకు మరింత సేవ చేసేందుకు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కార్యాలయం ఉపయోగించుకోవాలని సూచించారు.దేశంలో బీజేపీ పార్టీ ఏ విధంగా ఓటు చోరీ చేస్తుందో రాహుల్ గాంధీ వివరించి చెప్పారని,దీనిపై ఎన్నికల సంఘం స్పష్టమైన ఆధారాలు ఇవ్వాలని కోరారు.రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్,పీసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో గ్రామ గ్రామాన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దాంట్లో భాగంగా హుజూరాబాద్ నియోజకవర్గంలో వీణవంకలో మొదలు పెట్టామని అన్నారు.ఈ మేరకు డిక్లరేషన్ ఫాం పై ప్రణవ్ సంతకం చేసి డీసీసీ కార్యాలయానికి పంపారు.అదే విధంగా బూత్ స్థాయి నుండి గ్రామ గ్రామాన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేసి పంపాలని దీన్ని ఐదు రోజుల్లో పూర్తి చేయాలని కోరారు.ప్రజల్లో ఓటు చోరీపై విస్తృతంగా ప్రచారం




చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వీణవంక మండల నాయకులు పాల్గొన్నారు.

**బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ :** బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉందని దాని కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ ఇచ్చామని,బీసీలకు 42 శాతం ఇచ్చే వరకు కృషిచేస్తామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ బీసీల కోసం కొట్లాడుతుంటే బీజేపీ బిఆర్ఎస్ పార్టీలు లోపాయికార ఒప్పందంతో ప్రజలను మభ్యపెడుతున్నారని వ్యక్తం ఆగ్రహం చేశారు.ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చాకే ఎన్నికలకు వెళ్తామని పీసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ తెలిపారని ఇది కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి అని వొడితల ప్రణవ్ అన్నారు... **కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు:**వీణవంక మండల పరిధిలోని మల్లన్నపల్లి,ఘన్ముక్ల గ్రామాల నుండి పెద్ద ఎత్తున బీజేపీ,బిఆర్ఎస్ పార్టీల నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్.కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుంది అని,ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వీణవంక మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# ప్రత్యేక తనికీలు నిర్వహించిన రవాణా శాఖ అధికారులు

**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి ఆదేశానుసారం సిరిసిల్ల పట్టణములో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి 10 వాహనములను సీజ్ చేసినట్టు రవాణా శాఖ మోటారు వాహన తనిఖీ అధికారి గంధం వంశీధర్ మరియు సహాయక మోటారు వాహముల తనిఖీ అధికారి పృధ్వీరాజ్ వర్మ తెలిపారు సరియగు వాహనముల పత్రాలు లేని అధిక లోడ్ తీసుకువెళు తున్న వాహనాలను సీజ్ చేసినట్టు తెలిపారు. జిల్లాలో టాక్స్ కట్టకుండా,ఫిట్నెస్ లేకుండా,మరియు బీమా పత్రాలు,పొల్యూషన్ సర్టిఫికెట్, పర్మిట్ లను వాహనమునకు సంబంధించి అన్ని పత్రాలను వాహనం వెంట పెట్టుకోవాలని తెలిపారు ఎవరైతే టాక్స్ కట్టకుండా రోడ్డుపై వాహనములను తిప్పిన వాహనములకు 200% అపరాద పన్నుతో టాక్స్ కట్టవలసి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా వ్యక్తిగతంగా వాడే ద్విచక్ర వాహనములు మరియు కార్లు వాటి కాల పరిమితి మొదట తీసుకున్న సంవత్సరం నుండి 15 సంవత్సరముల వరకు ఉంటుందని తెలిపారు. ఇలా 15 సంవత్సరములు దాటిన సొంత వాహనములు గ్రీన్ టాక్స్ చెల్లించి మరియొక 5 సంవత్సరాలు వారి వాహనం లను పునరుద్ధరించుకోవాల్సిందిగా తెలిపారు. లేనియెడల మీ సొంతానికి వాడుకొనే ద్విచక్ర మరియు కార్లు సీజ్ చేస్తామని



తెలిపారు.అలాగే ప్రతీ వాహనము కు ముందు వెనుకాల ఒరిజినల్ రెడియం స్టిక్కర్స్ అతికించుకోవాల్సిందిగా ముఖ్యముగా ట్రాక్టర్ ట్రైలర్ వాహనములకు రెడియం తప్పని సరిగా ఉండాలన్నారు రెడియం లేని వాహనాలకు 1000 రూపాయల నుండి 2000 రూపాయల వరకు జరిమాన విధిస్తామనితెలిపారు.ఈతనిఖీలునిరంతరం ఉంటాయన్నారు.ఇట్టి తనిఖీల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా మోటారు వాహనముల తనిఖీ అధికారి గంధం వంశీధర్, మరియు సహాయక మోటారు వాహనముల అధికారి పృథ్వీరాజ్ వర్మ,సిబ్బంది కానిస్టేబుల్ ప్రశాంత్ సౌమ్య, రమ్య పాల్గొన్నారు.

# శ్రీ మహా శక్తి దేవాలయంలో వైభవం గా సంకష్ట చతుర్దశి వేడుకలు

**వేడుకల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్**



**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ పట్టణం లోని మహిమాన్విత భవ్య, దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో శుక్రవారం రోజున సంకష్టి చతుర్దశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. సంకష్ట సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజ , గణపతి హోమ కార్యక్రమాలను ఘనంగా చేపట్టారు.

ఆయా ప్రత్యేక పూజ, గణపతి హోమ కార్యక్రమాల్లో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ లతోపాటు అశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చోరీలకు పాల్పడుతున్న మైనర్ బాలుడు అరెస్ట్

**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 10,ప్రజాజ్యోతి:** ఫంక్షన్ హాల్స్ లలో దొంగతనాలకు పాల్పడుతున్న మైనర్ బాలుడిని కరీంనగర్ రూరల్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు,రూరల్ సిఐ ఏ.నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ కు చెందిన ఓ మైనర్ బాలుడు గతంలో పలు దొంగతనాలు చేసి అరెస్ట్ అయి వరంగల్ లోని జువైనెల్ హోమ్ లో ఉన్నాడు,తిరిగి వచ్చిన తర్వాత మళ్ళీ దొంగతనాలకు పాల్పడ్డాడు,ఈ నెల 8న శ్రీ లక్ష్మి సాయి బాంక్వెట్ హాల్ లోకి ప్రవేశించి 4 గ్రాముల.బంగారు కమ్మలను దొంగతనం చేసాడు,శుక్రవారం దొంగలించిన బంగారాన్ని బాలుడు విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు, దొంగలించిన బంగారాన్ని స్వాధీనపరచుకున్నట్లు సీఐ తెలిపారు.

# సభ్యత్వాలు బలమైన ఐక్యతకు ముందడుగు

**- మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులు జడల సురేందర్**

**రామగిరి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** సభ్యత్వాలు బలమైన ఐక్యతకు ముందడుగు అని మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులు జడల సురేందర్ అన్నారు. రామగిరి మండల కేంద్రంలోని సాయిరాం గార్డెన్ లో శుక్రవారం మున్నూరు కాపు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం కాగా, తొలి సభ్యత్వాన్ని కుడిది చలంకి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అమీర్ శెట్టి రామస్వామీతో కలిసి జిల్లా నాయకులు జడల సురేందర్ అందజేశారు. ఈ సందర్భంగా జడల సురేందర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. కుల బంధువులు తమ పేర్లను నమోదు చేసుకొని సభ్యత్వాన్ని పొందాలని సూచించారు. కార్యక్రమంలో తోట చంద్రయ్య, పుల్లెల కిరణ్, మైదం కుమార్, చిందం రమేష్, రొడ్డ శ్రీనివాస్, రౌతు శివ, తోట శంకర్, కాశెట్టి తిరుపతి, పుప్పాల గట్టయ్య, కొప్పుల సునీల్, కొమ్ము నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ లో అంతరాయం

**ముత్తారం అక్టోబర్,11 (ప్రజా జ్యోతి):** నేడు ముత్తారం మండలంలో పలు గ్రామాలలో విద్యుత్ లో అంతరాయం ఉన్నట్లు విద్యుత్ సహాయ ఇంజనీర్ సంతోష్ రెడ్డి తెలిపారు. 33/11 కేవీ ముత్తారం మరియు ఖమ్మంపల్లి సబ్ స్టేషన్ పరిధిలో గల సబ్ స్టేషన్ మరమత్తుల కరణంగా పారుపల్లి కేశనపల్లి ముత్తారం ఖమ్మంపల్లి సబుస్టేషన్ పరిధిలో గల ఖమ్మంపల్లి జిల్లెల్లపల్లి రంగయ్యపల్లి సీతంపేట లొమధ్యాహ్నం03:00నుండి 4:30 వరకు విద్యుత్సరఫరాలోఅంతరాయం ఉంటుందని సమాచారం వినియోగదారులు గమనించగలరని తెలిపారు.

# రైతులు మిల్లర్లకు గాని ఇతర దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు

**బి మండలంలో పలు గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.**

**ముస్తాబాద్: అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):**రాజన్న సిరిసిల్ల జిల్లా : ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు వడ్ల కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి హాజరైనారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు,వరి కోతలు పూర్తిస్థాయిలో మొదలు కాకముందే ఏర్పాటు చేస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు రైతులారా దళారుల , ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి వట్లను మిల్లర్లకు గాని ఇతర దళారులకు అమ్ముకోవద్దు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేస్తుంది మద్దతు ధర చెల్లిస్తుంది ఎవరు అధైర్య పడవద్దు అని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు రైతులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయ అన్నదానం ట్రస్టుకు 3 లక్షల విరాళం

**వేములవాడ, అక్టోబర్ 10, (ప్రజాజ్యోతి):**వేములవాడజిరాజన్న ఆలయ అన్నదానం ట్రస్టుకు సిరిసిల్లకు చెందిన జోగిని పెల్లి స్రవంతి – వెంకట కిరణ్ కుటుంబ సభ్యులు రూ.3,00,000 విరాళాన్ని ఆలయ ఈవో ఎల్. రమాదేవికి చెక్కు రూపంలో అందజేశారు. వారి వెంట ఆలయ ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్, అకౌంటు అడ్వైజర్ ఆగమరావు, అలాగే ఆలయ ఉద్యోగులు ఉన్నారు.



## ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ అవగాహన

కోనరావుపేట: అక్టోబర్.10(ప్రజాజ్యోతి):ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ అవగాహన కార్యక్రమం కోనరావుపేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లోని జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో భాగంగా మానసిక ఆరోగ్యం మరియు పరీక్షల సమయంలో ఒత్తిడిని ఎలా అధిగమించడం ,ఎక్కువగా ఆలోచించడం ,నిద్రపోకపోవడం, మరియు ఇతర మానసిక సమస్యల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డా:ప్రవీణ్ కుమార్ మానసిక వైద్య నిపుణులు,డా: వేణుమాధవ్ మండల వైద్యాధికారి, ప్రిన్సిపల్ ఏ ఎస్ ఎం సరిత పాల్గొన్నారు.



## కాంగ్రెస్ రిజర్వేషన్ల కపటనాటకాన్ని బిసిలు గమనిస్తున్నరు

**-ప్రజాక్షేత్రంలో ప్రతిఘటన తప్పదు-బిసి రిజర్వేషన్లపై బిజెపి రాస్తారోకో**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), అక్టోబర్10: బహుజనుల ఆత్మగౌరవంతో కాంగ్రెస్ పార్టీ ఆటలాడుతోందని కనీస నిబద్ధతలేని చట్టాలను రూపొందించి బిసిల పట్ల వివక్ష ప్రదర్శిస్తోందని భారతీయ జనతా పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసి రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పు వెలువడటంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాజీవ్ రహదారిపై బిజెపి శ్రేణులు రాస్తారోకో చేపట్టాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ముస్లిం మైనారిటీలను బిసి జాబితాలో చేర్చడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. రాజకీయంగా, ఆర్థికంగా, ఉపాధిపరంగా బిసిలు వెనకబడి ఉన్నారని, వారికి ప్రోత్సాహకం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజల మనోభావాలతో కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని, ప్రతీ అంశాన్ని ఓట్లతో ముడిపెట్టి చూడటం కాంగ్రెస్ సర్కారుకు అలవాటేనని ఎద్దేవా చేశారు. అత్యున్నత న్యాయస్థానాల్లో కేసు నిలవదని తెలిసే ముఖ్యమంత్రి రేవంతరెడ్డి స్థానిక ఎన్నికలకు ముందు బిసి రిజర్వేషన్ల అంశాన్ని లేవనెత్తారని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైన బుద్ధిమార్చుకొని కేవలం బిసీల్కు లబ్ది చేకూరేలా మాత్రమే చట్టాలను రూపొందించాలని డిమాండ్ చేశారు. కాగా రాస్తారోకో సందర్భంగా రాజీవ్ రహదారికి ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. ఆందోళన చేస్తున్న నాయకులను పోలీసులు పక్కకు జరపడంతో ట్రాఫిక్ సమస్య తీరింది. ఈ రాస్తారోకోలో నాయకులు శిలారపు పర్వతాలు, పల్లె సదానందం, పర్స సమ్మయ్య, వెళ్ళంపల్లి శ్రీనివాసరావు, బెజ్జంకి దిలీప్, శివంగారి సతీష్, రాజం మహంతక్రిష్ణ, జెట్టి రాజు, వేల్పుల లక్ష్మీనారాయణ, మోర మనోహర్, భూషనవేన శ్రీనివాస్ గౌడ్, పెంజర్ల రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



## బద్దిపల్లిలో హైమాస్ట్ లైట్లు ప్రారంభించిన సుడా చైర్మన్

కరీంనగర్, అక్టోబర్ 10, (ప్రజాజ్యోతి): బద్దిపల్లి ఇందిరమ్మ కాలనీ నుండి వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే రోడ్డులో ఆలయం పైన సుడా నిధులు పది లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక నాయకులు, ప్రజల కోరిక మేరకు పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామనిసుడా నిధులతో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఇవే కాకుండా ఇతర నిధులతో కూడా పనులను వేగవంతం చేస్తూ ఒకవైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమం దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంజాల స్వామి గౌడ్,కోడూరి శ్రీనివాస్ గౌడ్ఉప్పు తిరుపతి,బత్తిని గణేష్,మునిగాల శ్రీనివాస్,భూపతి, తాండ్ర రాజు,సందీప్,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# జీఎస్టీ సంస్కరణల అమలుకు సహకరించండి

**-కేంద్రీయ వస్తు సేవల పన్ను శాఖ అసిస్టెంట్ కమిషనర్ బాల సైదయ్య**



కరీంనగర్,అక్టోబర్ 10, (ప్రజాజ్యోతి): జీఎస్టీ సంస్కరణలు పేద మధ్యతరగతి ప్రజలకు ఒక వరం లాంటివని కేంద్రీయ వస్తు సేవల పన్నుల (సిజిఎస్టి) శాఖ కరీంనగర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ కే.బాల సైదయ్య అన్నారు. శుక్రవారం స్థానిక ఎల్ఐసి ఏజెంట్ల సంఘ భవనంలో వస్తు సేవల పన్ను అమలకు సంబంధించి పన్ను చెల్లింపు దారులు, ఆడిటర్లు, వాణిజ్య మరియు వినియోగదారుల సంఘాల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిఎస్టి సంస్కరణలు వ్యాపార నిర్వహణను సులభతరం చేస్తాయని,రిటైల్ ధరలు తగ్గి వినియోగం బలపడుతుందని తెలిపారు.ఇటీవల జరిగిన 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం వస్తు సేవల పన్నుల్లో గణనీయమైన సంస్కరణలు తీసుకువచ్చిన విషయాన్ని బాల సైదయ్య గుర్తు చేశారు.గతంలో ఐదు స్లాబులుగా ఉన్న వస్తు సేవల పన్నులు ప్రస్తుతం మూడు స్లాబులకు తగ్గిపోయాయని తెలిపారు. లగ్జరీ గూడ్స్ మినహా నిత్యవసరాలు అన్ని 0,5,18 శాతం స్లాబ్ లోకి వచ్చాయన్నారు.నిత్యవసరాలు, ఎలక్ట్రానిక్ గూడ్స్, సిమెంటు, వాహనాలు, ఆరోగ్యం, విద్య, చేతివృత్తుల ఉత్పత్తులపై పన్ను తగ్గడంతో నిత్యవసర వస్తువులు ప్రజలకు అందుబాటులోకి రావడానికి, ఆర్థిక వృద్ధికి ఊతం ఇవ్వడానికి దోహదపడతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వస్తు సేవల పన్ను సమర్థవంతంగా అమలు జరిగేలా చూడాల్సిన బాధ్యత వ్యాపార వాణిజ్య, సంఘాల ప్రతినిధులపై ఉందని ఆయన అన్నారు. మార్పు చేసిన వస్తు సేవల పన్నుకు విరుద్ధంగా విక్రయాలు జరిగితే వినియోగదారులు సంబంధిత వివరాలను తమ దృష్టికి తీసుకురావచ్చని ఆయన సూచించారు. అలాంటి సందర్భాలలో జీఎస్టీ అమలుకు విరుద్ధంగా వ్యవహరించే వ్యాపారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సవరించిన జిఎస్టి విరుద్ధంగా వ్యాపార లావాదేవీలు నిర్వహించే వ్యాపార వాణిజ్య సంస్థలకు సంబంధించిన వివరాలను తమ దృష్టికి తీసుకురావచ్చని ఆయన సూచించారు. ఈ సమావేశంలో కేంద్రీయ వస్తు సేవల పన్ను శాఖ పర్యవేక్షకులు పి ఎస్ ఎన్ బాబ్జి, ది శిరీష్ ,గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

రామగిరి, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి) : రామగిరి మండల పరిధిలో జరుగుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవే పనులను శుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. మంచిర్యాల-వరంగల్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రామగిరి మండలంలోని ఆదివారంపేట, బేగంపేట గ్రామాల్లో జరుగుతున్న హైవే పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. కలెక్టర్ శ్రీహర్ష మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణంలో రామగిరి మండలంలోని సి.ఎన్.జి వరకు పనులు పూర్తికాగా, మట్టి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. మిగతా పనులు కూడా సకాలంలో పూర్తి చేయాలని నిర్వాహకులను ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీ హర్ష ఆదేశించారు. రామగిరి తహసీల్దార్ సుమన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## బిసి రిజర్వేషన్ పేరుతో ఓడిపోతామనే భయంతో కాంగ్రెస్ కాలయాపన

**చిలువేరు సంపత్ కుమార్ ఉప్పుల కుమార్**

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి అక్టోబర్ 10: బీసీ రిజర్వేషన్ శాతం పేరుతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఉప్పుల కుమార్ శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమై ప్రజా వ్యతిరేకత మొదలైందని అన్నారు ఎన్నికలు నిర్వహించ చేతగాక లేనిపోని మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు ప్రజలు అన్ని గ్రహిస్తున్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని వారన్నారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పిల్లల మల్లి రాములు బిజెపి నాయకులు రాజ్ కుమార్ తోట శ్రీధర్ గరిడే కిషన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# సభ్యత్వాలు బలమైన ఐక్యతకు ముందడుగు

**- మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులు జడల సురేందర్**

రామగిరి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) : సభ్యత్వాలు బలమైన ఐక్యతకు ముందడుగు అని మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులు జడల సురేందర్ అన్నారు. రామగిరి మండల కేంద్రంలోని సాయిరాం గార్డెన్ లో శుక్రవారం మున్నూరు కాపు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం కాగా, తొలి సభ్యత్వాన్ని కుడిది చలంకి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అమీర్ శెట్టి రామస్వామితో కలిసి జిల్లా నాయకులు జడల సురేందర్ అందజేశారు. ఈ సందర్భంగా జడల సురేందర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. కుల బంధువులు తమ పేర్లను నమోదు చేసుకొని సభ్యత్వాన్ని పొందాలని సూచించారు. కార్యక్రమంలో తోట చంద్రయ్య, పుల్లెల కిరణ్, మైదం కుమార్, చిందం రమేష్, రొడ్డ శ్రీనివాస్, రౌతు శివ, తోట శంకర్, కాశెట్టి తిరుపతి, పుప్పాల గట్టయ్య, కొప్పుల సునీల్, కొమ్ము నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రామాలకు "హైకోర్టు,"చెంపపెట్టు

**బి ఆర్ ఎస్ బీసీ నాయకులు**

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 10( ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం రోజు విలేకరులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో హైకోర్టు ఇచ్చిన ర్పు ముఖ్యమంత్రిచెంపపెట్టుల ఉందని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కృష్ణ హరే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నట్టు అస్పష్టంగా కల్పించి బిసి ఓటర్లను మభ్యపెట్టే ప్రయత్నం, ఇకనైనా మానుకో రేవంత్ రెడ్డి బీసీ ప్రజలను మోసగించడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య కామారెడ్డి బీసీ డిక్లరేషన్ మాటల వరకే చేతులు కడప దాటకపోవడం విడ్డూరంగా ఉందని బీసీ నాయకులు అసంతృప్తితో విమర్శించారు .ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వరస కృష్ణ హరి ,మార్కెట్ కమిటీ మాజీ ఏఎంసి చైర్మన్ కొండ రమేష్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు ఆకుల



మురళి గౌడ్, బొప్పాపూర్ మాజీ సర్పంచ్ రామ భీమేష్ ,నర్సాగౌడ్ , జబ్బార్ పెంజర్ల నారాయణ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి అందె సుభాష్ ,అనసూయ, బాలయ్య ,సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలతో కాలయాపన

**-భాజాపా మండల శాఖ అధ్యక్షులు మారం శ్రీనివాసరెడ్డి-భాజపా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం**

**ముత్తారం అక్టోబర్,10 (ప్రజా జ్యోతి):** భాజాపా రాష్ట్ర, జిల్లా నాయకుల ఆదేశానుసారం శుక్రవారం రోజు మండల కేంద్రంలో మండల బిజెపి నాయకులు నిరసన కార్యక్రమం చేశారు. 42 శాతం బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తుందని, వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భా.జ.పా మండల శాఖ అధ్యక్షుడు మారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బిరుదు గట్టయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం అడవి శ్రీరాంపూర్ చౌరస్తాలో పార్టీ కార్యకర్తలతో నిరసన కార్యక్రమం చేపట్టిన సందర్భంగా బి.జె.పి మండల శాఖ అధ్యక్షుడు మారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల ముందు 42 శాతం రిజర్వేషన్ ఇస్తానని ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా గందరగోళం చేసిందన్నారు 42 శాతం బిసి రిజర్వేషన్ గురించి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా చేసినప్పుడే రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. 50 యేండ్లు కేంద్రాన్ని, రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ పరిపాలించిందని, వారికి జీవోల అమలుపై అవగాహన ఉండదా అని ప్రశ్నించారు. మోసం చేస్తేనే ప్రజలు నమ్ముతారని మరో సారి ప్రజలను మోసచేయడానికి 42 శాతం రిజర్వేషన్లను తెరపైకి తెచ్చారని ఎద్దేవా చేశారు. బీసి రిజర్వేషన్ల అంశం సరైందని, కానీ శాసనసభ తీర్మాణం చేస్తేనే సరిపోదని, పార్లమెంట్లో కూడా బిల్లు



ఆమోదిస్తేనే జీవో అమలు అవుతుందని తెలుసుకోలేని ప్రభుత్వం అని పేర్కొన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ శాసనసభ పరిధిలో ఉండదని, దానికి రాజ్యాంగ సవరణ చేయాలని, పార్లమెంట్లో నే బీసి రిజర్వేషన్ సాధ్యం అవుతుందని న్యాయ నిపుణులు ముందే చెప్పినప్పటికి జీవోను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేసిందని అన్నారు. గతంలో మహారాష్ట్ర ప్రభుత్వం ఇలాగే రిజర్వేషన్లను ఎన్నికలు నిర్వహించారని ఎన్నికల అనంతరం హైకోర్టు వాటిని రద్దు చేసిందని గుర్తు చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం జీవోను అమలు చేస్తుందని ఆ విధంగా సాధ్యమవుతుందా అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లు సోదా రమేష్, గుజ్జ గోపాల్ రావు, నాయకులు బియ్యాని శ్రీనివాస్, కంచె%శీ% రమేష్, పరికిపండ్ల మొగిలి, లక్కం పెద్దరాజగట్టు, జంగ మల్లయ్య, రత్నం సమ్మయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలతో రాజన్న లడ్డూ తయారీ

**-వదంతులు సృష్టించే వారిపై చర్యలు తప్పవు-ఈవో ఎల్ రమాదేవి**



**వేములవాడ, అక్టోబర్ 10, (ప్రజాజ్యోతి):** రాజన్న ఆలయంలో లడ్డు తయారీ నాణ్యత ప్రమాణాలతో, పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఏవో ఎల్ రమాదేవి స్పష్టం చేశారు. శుక్రవారం రాజన్న లడ్డుపై దుర్వాసన వస్తుందనే విషయంపై ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా లడ్డు నాణ్యతపై పరిశీలన చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో లడ్డూ నాణ్యంగా ఉందని గుర్తించడం జరిగిందన్నారు. కొంతమంది అపరిచిత వ్యక్తులు ఆలయంలో అనుమానాస్పదంగా తిరుగుతూ లడ్డుల విషయంలో వదంతులు సృష్టించారని అన్నారు. లడ్డూలు నాణ్యతగా ఉన్నాయని, రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా లడ్డు తయారీ విభాగాన్ని అన్నదాన సత్రంలోకి మార్చి భక్తుల సౌకర్యార్థం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి విషయంపై ఆ వ్యక్తుల్ని వివరణ అడుగగా, కొన్ని లడ్డులు నాణ్యంగా ఉన్నాయని, మరికొన్ని దుర్వాసన వస్తున్నాయని పొంతన లేని సమాధానాలు అనుమానాలకు తావిస్తుందన్నారు. లడ్డు నాణ్యత విషయంలో ఫుడ్ సేఫ్టీ అధికారులకు కూడా సమాచారం అందించడం జరిగిందని తెలిపారు. ఇందులో ఎలాంటి నిజం లేదని తేలితే దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. రాజన్న ఆలయంపై వస్తున్న వదంతులు నమ్మవద్దని, ఏదైనా ఉంటే అధికారికంగా మీడియా ద్వారా తెలియజేస్తామని తెలిపారు.

# బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాడాలి

**స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసమే రిజర్వేషన్ల డ్రామా**

**మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ అసలు నైజం**

**మాజీ ఎమ్మెల్యే కోరుకంటి**



**గోదావరిఖని , అక్టోబర్ 10(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాటం చేయాలని బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సవాల్ విసిరారు.శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశం ఆయన మాట్లాడారు.రిజర్వేషన్లపై అవగాహన రాహిత్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు.అధికారం కోసం బీసీ వాదాన్ని ఎత్తుకున్న హస్తం పార్టీ ఇపుడు నమ్మించి మోసం చేసిందన్నారు.బీసీ రిజర్వేషన్లపై 22 నెలలుగా కాలయాపన చేసిందని,6 గ్యారంటీల తరహాలోనే 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లోనూలబ్ధిపొందాలనిచేసినకుట్రలుపటాపంచలయ్యాయన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించేందుకు కేంద్రాన్ని పట్టుబట్టాల్సిన సిఎం రేవంత్‌రెడ్డి తెలివిగా పక్క దోవ పట్టించారని ఆక్షేపించారు.బీసీల పై తమకు నిజమైన ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెరతీశారని,స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా తాత్సారం చేశారన్నారు.రిజర్వేషన్లు 50శాతం దాటకుండా సుప్రీంకోర్టు పరిమితి ఉన్నప్పటికీ కేంద్రం వద్ద బిల్లు క్లియర్ కాదని తెలిసి 42 శాతం బీసీ బిల్లు పేరుతో రేవంత్ ప్రభుత్వం డ్రామాలాడిందని,రాజ్యాంగ సవరణ లేకుండా అసెంబ్లీ తీర్మానంతో పోరాటం చేస్తే ఉపయోగం ఉండదని విపక్షాలు,విద్యావంతులు చెప్పినప్పటికీ పెడచెవిన పెట్టిందని విమర్శించారు.ఎన్నికల నోటిఫికేషన్ దాకా తెచ్చి చివరకు కోర్టు ముందు చేతులెత్తేసిందని ఎద్దేవా చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే 42శాతం పెంపు విషయంపై ఢిల్లీలో కొట్లాడాలని సవాల్ విసిరారు.పార్లమెంట్‌లో చట్టం చేయించి,షెడ్యుల్ 9లో చేర్చాలని డిమాండ్ చేశారు.విలేఖరుల ఈ సమావేశంలో నాయకులు గోపు అయులయ్య యాదవ్,నడిపెల్లి అభిషేక్ రావు,ఆముల నారాయణ,బోడ్డు రవీందర్ కల్వచర్ల కృష్ణ వేణీ,ఎన్.మారుతి నూతి తిరుపతి,మెతుకు దేవరాజ్,చల్లా రవీందర్ రెడ్డి,మేడి సదానందం,పిల్లి రమేష్,తోకల రమేష్,సట్టు శ్రీనివాస్,బండారి ప్రవీన్,వెంకటేష్,సంధ్యా రెడ్డి,సాయి కుమార్,కోడి రామకృష్ణ పాల్గొన్నారు.

# సీతంపేట గ్రామపంచాయతీలో జరిగిన అవినీతిపై డి ఎల్ పి ఓ విచారణ



**ఇల్లందకుంట,అక్టోబర్10( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన పలు అభివృద్ధి పనులలో వచ్చిన అవినీతి ఆరోపణపై డి ఎల్ పి ఓ శు క్రవారం విచారణ చేపట్టారు. తాజా మాజీ సర్పంచ్ మూడెత్తుల వెంకటస్వామి అవినీతికి పాల్పడ్డాడని మాజీ ఎంపీటీసీ తెడ్ల ఓదెలు గత నెల 22న జిల్లా కలెక్టర్ కి చేసిన ఫిర్యాదు చేశారు. డి ఎల్ పి ఓ పాత శ్రీనివాస్ సీతంపేట గ్రామంలో క్షేత్రస్థాయిలో ప్రజల ముందు విచారణ చేపట్టారు. తాజా మాజీ ఎంపీటీసీ తెడ్ల ఓదెలతో పాటు పలువురు వార్డు సభ్యుల నుండి అవినీతి ఆరోపణలకు సంబంధించిన పలు వివరాలను సేకరించారు. అనంతరం తాజా మాజీ సర్పంచ్ వెంకటస్వామి నుండి వచ్చిన అవినీతి ఆరోపణలపై వివరణ తీసుకున్నారు. ఈ సందర్భంగా డివిల్పిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, డి పి ఓ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీలో జరిగిన అవినీతి ఆరోపణలపై విచారణ చేపట్టినట్లు తెలిపారు.. క్షేత్రస్థాయిలో అవినీతి ఆరోపణల వివరాలను సైతం పరిశీలించమని అన్నారు. అనంతరం గ్రామపంచాయతీ రికార్డులను సీజ్ చేశామని పూర్తిస్థాయిలో రికార్డును పరిశీలించిన మీదట నివేదికను జిల్లా కలెక్టర్ కి, డిపిఓ కు అందజేయనున్నట్లు తెలిపారు.

# పేకాట రాయుళ్ల పట్టివేత

**పోలీసులు అదుపులో ఆరుగురు**

**- రూ. 4460, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం**

**కోరుట్ల అక్టోబర్ 10 ప్రజాజ్యోతి:** కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగులపేట గ్రామ శివారులోని బర్ల కొట్టం వద్ద పేకాట ఆడుతున్నారన్న విశ్వాసనీయత సమాచారం మేరకు జగిత్యాల సిసిఎస్ మరియు కోరుట్ల పోలీస్ ఆధ్వర్యంలో దాడి చేసి పేకాట ఆడుతున్న 6 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి , 5 సెల్ ఫోన్లు, రూ.4460/- నగదును స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలపై పటిష్టమైన నిగ ఉంటుందని హెచ్చరించారు. పేకాట ఆడిన అసంఘిక కార్యకలాపాలకి పాల్పడిన వారిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, పేకాట ఆడుతున్న వారి గురించి సమాచారం అందించిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని కోరుట్ల ఎస్ఐ చిరంజీవి తెలిపారు.



## జగిత్యాల నుండి శబరిమలకు మహాపాదయాత్ర

**-కాలి నడక కఠిన దీక్ష**

**జగిత్యాల టౌన్, అక్టోబర్ 10,ప్రజాజ్యోతి:**జగిత్యాల పట్టణానికి చెందిన అయ్యప్ప భక్తులు దామోదర్ స్వామి,నాగరాజు స్వామి, రమేష్ స్వామి జగిత్యాల పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో ఆలయ అర్చకులు బండపెల్లి లక్ష్మీపతి శర్మ చే మాలదారణ చేసుకొని ఇరుముడి కట్టుకొని శబరిమల కు కాలినడకన బయలు దేరారు.ఈ కాలినడకన బయలు దేరిన అయ్యప్ప భక్తులు మాట్లాడుతూ సమస్త మానవాళి శాంతి శ్రేయస్సుకై కరీంనగర్ గడప నాగరాజు గురుస్వామిఆధ్వర్యంలో 2025 అక్టోబర్ 10 శుక్రవారం రోజు ఉదయం జగిత్యాల అయ్యప్ప స్వామి దేవాలయంలో ఇరుముడి కట్టుకొని జగిత్యాల నుండి శబరిమలై సుమారు 1450 కిమీ 48 రోజులు పాదయాత్ర జరుగుతుంది అని అన్నారు.మా అయ్యప్ప స్వాముల కాలి నడక మహా పాదయాత్ర 27 నవంబర్ నాటికి శబరిమల సన్నిధానం చేరుకుంటాము అని చెప్పారు. ఈ పాదయాత్రలో భక్తులు కొందరు సుమారు కొండగట్టు వరకు పాద యాత్ర చేసి సాగ నంపి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బండ పల్లి లక్ష్మి పతి శర్మ,త్రిపాఠి ఆచార్య, ఆలయ కమిటీ దశరథరెడ్డి గురుస్వామి, మానాల కిషన్ గురుస్వామి, బండారి విజయ్ గురుస్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## మద్యం టెండర్ల దరఖాస్తుల ప్రక్రియ పరిశీలన

**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 10,ప్రజాజ్యోతి:**

జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో జరుగుతున్న మద్యం టెండర్ల దరఖాస్తు ప్రక్రియను శుక్రవారం కరీంనగర్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు.దరఖాస్తుదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.అభ్యర్థులకు కావాల్సిన దరఖాస్తు ఫారాలు అందుబాటు ఉంచాలన్నారు.హుజరాబాద్ స్టేషన్ పరిధిలోని మొలంగూరు మద్యం దుకాణానికి దరఖాస్తు స్వీకరించి దానికి సంబంధించిన ఎంట్రీ పాస్ ను దరఖాస్తుదారునికి ఆయన అందజేశారు,ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ కరీంనగర్ డీఈఓ పి.శ్రీనివాసరావు,ఇన్స్పెక్టర్లురాము,అశోక్ కుమార్,సబ్ ఇన్స్పెక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు.




# విద్యుత్ ప్రమాద మృతుల బాధిత కుటుంబాలకు రూ.10లక్షల పరిహారం

**- కోరుట్ల విద్యుత్ శాఖ ఏడీఇ బొప్పరాతి రఘుపతి**



కోరుట్ల,అక్టోబర్ 10 ప్రజాజ్యోతి: ప్రమాదవశాత్తు విద్యుత్ తగిలి మరణించిన వారి కుటుంబ సభ్యులకు విద్యుత్ శాఖ నుండి రూ. 10 లక్షల పరిహారం అందించామని కోరుట్ల విద్యుత్ శాఖ ఏడీఇ బొప్పరాతి రఘుపతి తెలిపారు. విద్యుత్ ప్రమాదానికి గురై మరణించిన వారి కుటుంబ సభ్యులకు చెరో రూ. 5 లక్షలుచొప్పున మొత్తం రూ.10 లక్షల పరిహారాన్ని కోరుట్ల విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏడీఇ బొప్పరాతి రఘుపతి శుక్రవారం అందించారు. కోరుట్ల పట్టణం హాజీపూర్ చెందిన షేక్ షఫీక్ రోజువారి గృహ నిర్మాణ కూలీగా పని చేస్తున్న క్రమంలో గుంతలో నీరు తీయడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో మోటార్ వైర్ ఫెయిల్యూర్ వల్ల విద్యుత్ షాక్ తగిలి మృతి చెందగా కోరుట్ల మండలంలోని మోహనరావుపేట గ్రామానికి చెందిన గుండవేణి రాజేందర్ శుభాకార్యం కోసం మేడిపల్లి మండలం గోవిందారం గ్రామంలో ఇంటికి సున్నం వేస్తుండగా విద్యుత్ వైర్ ఇన్సులేషన్ ఫెయిల్యూర్ వల్ల కోరుట్ల ఏడీఇ బొప్పరాతి రఘుపతి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ ఏఇ శ్యామ్, మన్నెగూడెం ఏఇ అశోక్, సబ్ ఇంజనీర్ లు దామోదర్, జ్యోతి, సిబ్బంది రాజావీరు, దేవరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మెటా ఫండ్ ప్రొ యాప్ కేసులో నిందితుల అరెస్ట్

**విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**




**జగిత్యాల క్రైమ్,అక్టోబర్10, ప్రజాజ్యోతి:** మెటా ఫండ్ ప్రో అనే యాప్ ను క్రియేట్ చేసి ఒక లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే మూడు లక్షల రూపాయలు వస్తాయని, అదేవిధంగా ఎక్కువ మందిని జాయిన్ చేపిస్తే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు విదేశీ యాత్రలు ఉచితంగా చేయవచ్చు అని గొలుసుకట్టు వ్యాపారం పేరుతో జగిత్యాలకు చెందిన ఏ వన్ కస్తూరి రాకేష్ కుమార్ అమాయక ప్రజల నుండి డబ్బులు వసూల్ చేసి ఈ డబ్బులను క్రిప్టో కరెన్సీ లో ఇన్వెస్ట్ చేసి పెద్ద మొత్తం లో లాభాలు వస్తాయని ఏ వన్ కస్తూరి రాకేష్ కుమార్ కొడిమ్యాలకు చెందిన ఏ టూ సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, ఏ త్రీ వీరబత్తిని రాజు లతో కలిసి మూకుమ్మడిగా కొడిమ్యాలకు చెందిన ముగ్గురు వద్ద నుండి సుమారు 20 లక్షల రూపాయలు వసూలు చేసి వారికి మూడింతల లాభం వస్తుందని గోవా,సింగపూర్, దుబాయ్ వంటి దేశాలకు ఉచితంగా టూర్ పంపిస్తామని ఆశ చూపి ఎటువంటి డబ్బులు వారికి ఇవ్వకుండా మోసం చేసి మెటా ఫండ్ ప్రో యాప్ ని క్లోజ్ చేయడంతో, పెట్టుబడి పెట్టిన అనేక మంది బాధితులు నష్టపోయారు ఇందుకు గాను కొడిమ్యాల కు చెందిన బాధితురాలు పిర్యాదు మేరకుకొడిమ్యాలపోలీస్ స్టేషన్ లో 318(4),316(2),ఆర్/డబ్ల్యు 3(5) బి ఎన్ ఎస్ ,సెక్షన్ 5 ఆఫ్ తెలంగాణ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్మెంట్స్ యాక్ట్ 1999 సెక్షన్ 3 ,4 ఆఫ్ ది ప్రైజ్ చిట్స్ %డ% మనీ సర్కులేషన్ స్కీం యాక్ట్ 1978 కేసు నమోదు చేసి ఏ టూ తిరుపతిరెడ్డి ఏ త్రీ రాజు లను 2025 సెప్టెంబర్ 08 బుధవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు ఇన్వెస్టిగేషన్ లో భాగంగా ఏ వన్ రాకేష్ కుమార్ ను శుక్రవారం రోజున అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు ఏ వన్ రాకేష్ కుమార్ వద్ద నుండి తోషిబా లాప్టాప్ లక్ష రూపాయల నగదు బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్స్ ఏటీఎం కార్డ్ క్రెడిట్ కార్డులు సీజ్ చేశారు ప్రజలేవరు గొలుసు కట్టు వ్యాపారం పేరుతో క్రిప్టో కరెన్సీ లో ఇన్వెస్ట్ చేసి అధిక మొత్తంలో లాభాలను అందిస్తామని విదేశీ టూర్లకు పంపిస్తామని చెప్పే వారి మాటలు నమ్మి మోసపోవద్దు అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు ఈ మీడియా సమావేశంలో డిఎస్పి రఘు చందర్, మల్యాల సి.ఐ రవి, కోడిమ్యాల ఎస్సై సందీప్ పాల్గొన్నారు.

# టీవీవీపీ వైద్య ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందజేయాలి

**- జీతాలు చెల్లించాలని కోరుతూ ఉద్యోగులు నిరసన**




**కోరుట్ల,అక్టోబర్ 10 ప్రజాజ్యోతి:** రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ వైద్య విధాన పరిషత్తు కు సంబంధించిన ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్య సిబ్బందికి సకాలంలో జీతాలు చెల్లించాలని కోరుతూ శుక్రవారం కోరుట్ల ఏరియా ఆసుపత్రి ఉద్యోగులు విధులు ముగిసిన అనంతరం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వైద్య సిబ్బంది మాట్లాడుతూ సకాలంలో జీతాలు రాక తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న ఉద్యోగుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారన్నారు. బ్యాంకులలో లోన్లు తీసుకొన్న, హౌసింగ్ లోన్ తీసుకున్న ఉద్యోగులు, ఆడపిల్లల పెళ్లిళ్లకు తీసుకున్న లోన్లతో సరైన సమయంలో అప్పు కట్టలేక బ్యాంకు మేనేజర్ల ఒత్తిడి తట్టుకోలేక మానసిక ఇబ్బంది పడుతున్నామన్నారు. అలాగే బ్యాంకులలో ఇచ్చినచెక్కులు బోన్స్ అవుతున్నాయిని అన్నారు. వివిధ రకాల రోగాల పాలై చికిత్స తీసుకున్న ఉద్యోగులకు సరైన జీతం రాక అపోసోప్పులు తీసుకోవాల్సి వస్తుందన్నారు. తీసుకున్న అప్పు సరైన సమయంలో తీర్చలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ వైద్య విధాన పరిషత్ విభాగంలో డాక్టర్స్ మొదలుకొని అన్నీ క్యాడర్ ల వైద్య సిబ్బందికి, మరియు మినిస్టీరియల్ సిబ్బందికి నేటికీ వేతనాలు అందలేదని,ప్రతీ నెలా 10 నుండి 15 తేదీ వరకు వేతనాలు అందడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి జీతాల విషయంలో జాప్యం జరగకుండా తగు చర్యలు తీసుకొని, ఉద్యోగులకు సరైన సమయంలో జీతాలు అందజేయాలన్నారు.అలాగే 010 ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సునీత రాణి, జూనియర్ అసిస్టెంట్లు రాజశేఖర్,నాచ్చయ్య,వైద్య సిబ్బంది సరళ,ప్రమీల, కవిత,శ్రీధర్,చారి,సురేందర్,చిరంజీవి,నగేష్ తదితరులు పాల్గొన్నారు.